

**సివిల్ జడ్జి కోర్ట్ అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా ఆరెల్లి శ్రీనివాస్ గౌడ్**

2

www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

గురువారం 13, మార్చి 2025 | పేజీలు: 04

## పెబ్బేరు ఎస్ఐ అరాచకాలపై

# డీజీపికి ఫిర్యాదు

- మార్కెట్ గోదాం నిందితులకు అండగా పెబ్బేరు ఎస్సై
- ఎస్సైపై వెంటనే శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి
- బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ ఛైర్మన్ రాచాల యుగంధర్‌గౌడ్

### - ల్యాండ్, రేషన్, ఇసుక మాఫియాలతో కుమ్మక్కు




వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 12:

వనపర్తి జిల్లా పెబ్బేరు ఎస్సై హరిప్రసాద్‌రెడ్డి అవినీతి, అరాచకాలపై విచారణ జరిపి అతనిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ డీజీపీకి బీసీ పొలిటికల్ జేఏసీ ఫిర్యాదు చేసింది. బుధవారం హైదరాబాద్ లక్డికాపూల్‌లోని డీజీపీ కార్యాలయంలో ఫిర్యాదు చేసిన అనంతరం  జేఏసీ స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ మాట్లాడుతూ పెబ్బేరు ఎస్సై హరిప్ర సాద్ రెడ్డి ల్యాండ్ మాఫియా, ఇసుక మాఫియా, రేషన్ మాఫియాలతో కుమ్మక్కై నెలకు దాదాపు రూ.10లక్షల దాకా వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఇటీవల ఓ మహిళ మెడలో నుంచి బంగారం చోరీకి గురైందని... ఆ రికవరీ మొత్తాన్ని కోర్టులో డిపాజిట్ చేసి కోర్టు ద్వారా బాధితులకు ఇవ్వాలి.. కానీ మిగతా 2లో..




## కుటుంబాలను కబలిస్తున్న

# బెట్టింగ్ భూతం...

- సరదాగా మొదలై వ్యసనంగా మారి సర్వసం కోల్పోయేలా చేస్తున్న బెట్టింగ్ మహమ్మారి'
- గెలుస్తామనే పంతం, అప్పులతో అంతం
- ఆన్‌లైన్ బెట్టింగ్ మాయలో జీవితాలు ఆగం'
- బెట్టింగ్‌లకు బానిసలుగా మారి అప్పులపాలయి ఆత్మహత్యలకు పాల్పడుతున్న చాలా మంది యువత
- కుటుంబాలను రోడ్డున పడేస్తున్న బెట్టింగ్ మాఫియా

తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/సైదులు)-మార్చి 12:

బెట్టింగ్ అనేది ఆన్‌లైన్ అయినా, ఆఫ్ లైన్ అయినా జీవితాలు ఆగం కావడం కాయం, ఒక ఆటపై, పరిస్థితిపై డబ్బు ని పెట్టి ఎక్కువ డబ్బు రావాలని ఆశించడం, అది క్రికెట్, పుట్బాల్, క్యాసినో, ఆన్ లైన్ రమ్మీ, ఆన్ లైన్ గేమింగ్, ఎన్నికలు , కోడి పందాలు అని చాలా రకాలకు విస్తరించి వుంది. బెట్టింగ్ ఊబిలో ఎక్కువగా మధ్య తరగతి ప్రజలు, యువకులు చిక్కుకుంటున్నారు, తక్కువ కాలంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే ఆశ, కుటుంబ ఆర్థిక పరిస్థితులు వీరిని బెట్టింగ్ కు బనిసలుగా మారుస్తున్నాయి. వీరితో పాటు బాగా చదువుకున్న వారు సమాజంలో ఉన్నత స్థితిలో వున్న వారు కూడా ఈ బెట్టింగ్‌కు బలియైన వారి జాబితాలో వున్నారు. ప్రతీ రోజు ఎక్కడో ఒక దగ్గర ఆన్‌లైన్ బెట్టింగులు వల్ల అప్పులపాలు అయి ఆత్మహత్యలు చేసుకోవడం వింటూనే వున్నా, బెట్టింగు వ్యసనం వల్ల డబ్బుల కోసం లోన్ యాప్స్‌లో అప్పులు అధిక వడ్డీలకు మిగతా 2లో..



# కుటుంబాలను కబళిస్తున్న బెట్టింగ్ భూతం

(మొదటిపేజీ తరువాయి..)

తీసుకొని అవి చెల్లించలేక మానసిక ఒత్తిడికి లోనై చాలా మంది యువత విపరీత నిర్ణయాలు తీసుకుంటున్నారు.. ఇది సమాజానికి ఎంత మాత్రం శ్రేయస్కరం కాదు.

**బెట్టింగ్ వ్యసనంగా మారడానికి ముఖ్య కారణాలు:**

- తక్కువ పెట్టుబడితో అధిక లాభాల ఆశ
- ఆన్లైన్ బెట్టింగ్ యాప్స్ వినియోగ దారులను ఆకర్షించేందుకు తక్కువ పెట్టుబడి పెట్టుకునే అవకాశం కల్పిస్తాయి, మొదట కొంత డబ్బు గెలిచిన తరువాత మరింత పెట్టుబడి పెట్టేందుకు ప్రేరేపిస్తాయి, చివరికి మొత్తం డబ్బు కోల్పోయే స్థితికి తీసుకువస్తాయి ఇది బెట్టింగ్ మాఫీయాలకి వెన్నతో పెట్టిన విద్య మొదట ఆశ చూపి చివరికి ఆగం చేస్తాయి..
- క్షిణిక ఆనందాన్ని ఇచ్చి దీర్ఘకాల నష్టాలను మిగిలిస్తాయి..

**కుటుంబ ఆర్థిక ఇబ్బందులు:**

మధ్య తరగతి ప్రజలు డబ్బు కోసం ప్రతిరోజు చాలా పోరాడాల్సి వస్తుంది వారి జీవితాల్లో డబ్బే అన్నిటినీ నిర్ణయించే వస్తును, ఇదే బెట్టింగ్ కు బానిసలుగా చాలా మందిని మారుస్తుంది, తక్కువ కాలంలో, తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు వస్తాయనే అత్యాశ, అలాగే కుటుంబ ఆర్థిక పరిస్థితి మెరుగవుతుందే ఆశ చాలా మందిని బెట్టింగ్ వైపు మళ్లెలా చేస్తోంది.

**స్నేహితుల ఒత్తిడి, సోషల్ మీడియా ప్రబావం:**

- సాంకేతికత పెరిగే కొద్దీ అందరికి ఇంటర్నెట్ అందుబాటులోకి వచ్చింది, పూట గడవని ఇల్లులు వుంటాయేమో గానీ ప్రస్తుతం సెల్ ఫోన్, ఇంటర్ నెట్ లేని ఇల్లులు మాత్రం లేవు అనేలా వుంది ప్రస్తుతం సమాజంలో, అది మంచికి వాడితే పర్లేదు కానీ చెడుకు వాడితేనే ఇబ్బంది,
- వివిధ సోషల్ మీడియా వేదికల ద్వార (ఇన్స్టాగ్రామ్, పేస్ బుక్స్, ట్విట్టర్ వంటి మరెన్నో..) చాలా మంది బాధ్యత లేని ఇన్ఫ్లూఎన్సర్స్, సెలబ్రెటీలు బెట్టింగ్ యాప్స్ని ప్రమోట్ చేయడం, వారిని గుడ్డిగా ఆరాధించే, అనుసరించే సామాన్య జనం వాటికి బానిసలుగా మారడం ప్రస్తుతం సమాజంలో ఒక పరిపాటిగా మారింది..
- నేను బెట్టింగ్ ఆడి ఇంత గెలిచాను అంత గెలిచాను అని ఫేక్ వీడియోల ద్వారా పబ్లిసిటీ చేసుకోవడం.
- తెలిసిన స్నేహుతులు నమ్మి ఒత్తిడి తేవడం వంటివి బెట్టింగ్ను చాలా మందికి వ్యసనంలా మారేలా చేస్తున్నాయి

**ఆన్లైన్ యాప్స్ ప్రబావం, ధన సంపాదన వ్యామోహం:**

భారత దేశంలో బెట్టింగ్ యాప్స్ కి పర్మిషన్స్ లేకున్నా ఇల్లిగల్ అని తెలిసినా కూడా వ్యవస్థలో వున్న లోపాలు, మానిటరింగ్ సరిగా లేకపోవడం వల్ల వివిధ మార్గాల ద్వారా బెట్టింగ్ మాఫియా వాటినీ జనాలకు చేరువచేస్తోంది, అలాగే త్వరతగతిన డబ్బు సంపాదించాలనే ఆశ కూడా బెట్టింగ్ కు బానిసగా మారుస్తుంది..

**బెట్టింగ్ పర్యవసానాలు, దుష్పరిణామాలు:**

- వ్యక్తిగత జీవితాలు నష్టపోవడం
- ఆర్థిక సంక్షోభం, అప్పుల పాలు అవ్వడం
- కుటుంబ కలహాలు, కుటుంబాలు విచ్చినం కావడం
- నేర ప్రవృత్తి పెరగడం
- శారీరక, మానసిక ఆరోగ్య సమస్యలు రావడం..
- ఇలా వ్యక్తిగత జీవితాలను, కుటుంబాలను సర్వనాశ నం చేసి సమాజపై చెడు ప్రభావాన్ని చూపిస్తుంది..



**నియంత్రణ చర్యలు:**

- ఆన్లైన్ బెట్టింగ్ యాప్స్పై ప్రభుత్వాలు శాశ్వత నిషే ధం విధించాలి, బెట్టింగ్ మాఫియాపై, వాటిని ప్రమోట్ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి
- యువతలో, ప్రజలలో బెట్టింగ్ల వల్ల కలిగే నష్టాల గురించి అవగహన కల్పించడం, నష్టపోయిన వారి జీవితాలను ఉదహరించడం వంటివి చేయాలి
- కుటుంబ సభ్యులు తమ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి అదే పనిగా మొబైల్ వాడడం, సోషల్ మీడియాలో గంటల తరబడి ఉండడం వంటివి గమనించగానే వారిని హెచ్చరించడం, మానసిక ఆరోగ్యంపై అవగహన కల్పించడం వంటివి చేయాలి
- ఎవరైనా బెట్టింగ్ లో నష్టపోయిన వారు వున్నా వారికి మద్దుతుగా నిలిచి వారిని దాని నుండి బయట పడేలా కౌన్సిలింగ్ లాంటివి ఇప్పించాలి అలా చేస్తే వారిలో ఆత్మహత్యా అలోచనలు తగ్గుతాయి ..
- జీవితం విలువను తెలియజేయడం చాలా ముఖ్యం
- బెట్టింగ్ అనేది ఒకసారి మొదలు అయితే అది జీవితాలను చిదిమేసే దాకా వదలదు, అది వ్యసనంగా మారక ముందే గుర్తించి నిరోధించాల్సిన అవసరం ఎంతైనా వుంది ఇందులో ప్రభుత్వాలు, కుంటుంబాల పాత్ర ఎంతో ముఖ్యం.. బెట్టింగ్ మిగిల్చే నష్టం తరతరాలను చిదిమేస్తుంది , చైతన్యంతో ప్రయత్నించక పోతే సమాజం అనేక విధాలుగా నష్ట పోతుంది..
- బెట్టింగ్ అనేది ఒక అనిశ్చితమైన ఆట వ్యసనంగా మారి జీవితాలను,కుటుంబాలను బలి చేస్తోంది..

కష్టపడకుండా వచ్చేది ఏది కష్టపెట్టకుండా మాత్రం పోదు అనే వాస్తవాన్ని విస్మరించకు. సక్రమ మార్గంలో, కష్టపడి, నిజాయతీగా సంపాదించేదే నీకు మనశ్శాంతిని, మానసిక ప్రశాంతను, సమాజంలో గౌరవాన్ని, కుటుంబంలో విలువను ఇస్తుందని మరువకు.

---

## పెబ్బేరు ఎస్సై అరాచకాలపై డీజీపీకి ఫిర్యాదు

(మొదటిపేజీ తరువాయి..)

ఆయన దుర్బుద్ధితో కోర్టులో రూ.70వేలు మాత్రమే డిపాజిట్ చేసి మిగతాది లంచంగా తీసుకొని బాధితులకు ఫోన్ పే ద్వారా రూ.50వేలు ఒకసారి, రూ.30 వేలు మరొకసారి వేసి మమ అనిపించారని, మరొక మహిళకు సైతం రూ.50వేలు ఫోన్ పే చేసినట్లు తెలిపారు. ప్రధాన పత్రికలలో ఆధారాలతో సహా కథనాలు వచ్చినా జిల్లా ఎస్పీ కాని, ఐజీ కానీ చర్యలు తీసుకోవడం లేదని, అందుకే ఎస్సై అరాచకాలపై డీజీపీకి ఫిర్యాదు చేశామని అన్నారు.ఎస్సై అరాచకాలపై సాక్ష్యాధారాలు, బాధితులతో మాట్లాడిన కాల్ రికార్డింగులు, ఆయన మీద సేకరించిన అన్ని వివరాలను డీజీపీకి అందించడం జరిగిందని అన్నారు. ఎస్సై చాలా దిగజారి ప్రవర్తిస్తున్నారని, ఆఖరికి ఇసుప సామగ్రి విక్రయించే వారి నుంచి కూడా నెలకు రూ.లక్షల్లో వసూలు చేస్తున్నారని తమ దృష్టికి వచ్చిందన్నారు. దొంగల నుంచి రికవరీ చేసిన దాని నుంచి కూడా వసూలు చేస్తున్నారని ఫైర్ అయ్యారు.ఇసుక దందా, రేషన్ దందా అన్నిట్లలో ఆయనకు నెలకు వాటాలు ముట్టాల్సిందేనని, పెబ్బేరులో మార్నింగ్ వాక్ కార్యక్రమానికి వెళ్తే అనేకమైన ఫిర్యాదులు ఎస్సై పై వచ్చాయన్నారు. మరొక విషయమేమిటంటే చట్టం ప్రకారం మహిళ నిందితులను పట్టుకుంటే 24 గంటలలోపు పంపించాల్సి ఉంటుంది.. కాని ఈ ఎస్సై ఏకంగా 8 రోజులు స్టేషన్లోనే ఉంచారని, కనుక ఎస్సైపై చర్యలు తీసుకొని ఆయనను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి నాయకులు రాఘవేందర్ గౌడ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు గోటూరి రవీందర్ గౌడ్, రేనట్ల మల్లేష్,ముత్యాల వినోద్ సాగర్, మ్యాదరి రాజు తదితరులు పాల్గొన్నారు.

---

## సివిల్ జడ్జి కోర్ట్ అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్గా ఆరెల్లి శ్రీనివాస్గౌడ్



**మహబూబాద్, (నేటి ఫోకస్న్యూస్ ప్రతినిధి/సైదులు)-మార్చి 12:**

గత ఎన్నో ఏళ్లుగా న్యాయవాద వృత్తిలో కొనసాగుతూ సివిల్, క్రిమినల్ న్యాయవాదిగా కొనసాగుతున్న ఆరెల్లి శ్రీనివాస్ గౌడ్ జిల్లా సీనియర్ సివిల్ జడ్జ్ కోర్టులో అసిస్టెంట్ గవర్నమెంట్ లీడర్గా బాధ్యతలు స్వీకరించారు. మహబూబాబాద్ కేంద్రంలో మంచి పేరు ప్రఖ్యాతులు సాదించిన ఆరెల్లి శ్రీనివాస్ మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అనంతారం గ్రామానికి చెందిన ఆరెల్లి రాజయ్యగౌడ్-సోమక్క దంపతుల కుమారుడు శ్రీనివాస్ ఏజిపి గా నియామకం కావడం పట్ల జిల్లావ్యాప్తంగా పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. ఈ అవకాశం దక్కడు నాకు పూర్వజన్మ సుకృతమని పేర్కొన్నారు. బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్ ను న్యాయస్థానంలోని న్యాయమూర్తులను మర్యాదపూర్వకంగా కలిసారు. వారితోపాటు శాఖకు చెందిన పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు.



---

## బీజెపి, బీఆర్ఎస్లు ఓట్ల రాజకీయాలు

- అచ్చంపేట అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి కేతావత్ చందర్ నాయక్





**అచ్చంపేట, (నేటి ఫోకస్న్యూస్ ప్రతినిధి/సైదులు)-మార్చి 12:**

బీజెపి, బీఆర్ఎస్ పార్టీలు ప్రజల కోసం కాకుండా ఓట్ల రాజకీయాలు చేస్తున్నాయని అచ్చంపేట అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేతావత్ చందర్ నాయక్ అన్నారు.ఆయన అచ్చంపేటలో విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ పోటీ చేయకుండా బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులకు మద్దతు తెలిపి వారి గెలుపు కోసం కృషి చేశారని ఆయన అన్నారు. సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి ప్రవేశ పెడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రతి గడపగడపకు తీసుకెళ్తామని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చూపుతామని అన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థి నిలబెట్టలేని బిఆర్ఎస్ పార్టీకి త్వరలోనే మన కూడా లేకుండా పోతుందని విమర్శించారు.



# నైపుణ్యాభివృద్ధితోనే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు

### -తెలంగాణ ఉద్యానవర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ దండా రాజిరెడ్డి



**పెద్దమందడి నేటి ఫోకస్ న్యూస్:**

రాష్ట్రంలోని ప్రతి పాఠశాలలో విద్యార్థుల కు మధ్యాహ్న భోజనంలో అవసరమైన కూరగాయలు, పండ్లు సొంతంగా పాఠశాలలో పెంచుకోవడానికి 'ఉద్యాన మోడల్' అభివృద్ధి చేస్తున్నామని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ డాక్టర్ దండా రాజిరెడ్డి అన్నారు.

ఆధునిక పరిజ్ఞానంతో కూడిన నైపుణ్యాభివృద్ధితోనే విద్యార్థులు బంగారు భవిష్యత్తు సొంతం చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. ఎక్క గ్రూపు ఫౌండేషన్ తో కలిపి వనపర్తి జిల్లా పెద్దమందడి మండలంలోని మోజెర్లలో గల ఉద్యాన కళాశాల వేదికగా ఏర్పాటు చేసిన కెరీర్ ట్రైనింగ్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పోటీ ప్రపంచంలో నైపుణ్యంతో పాటు పర్సనల్ డెవలప్మెంట్ ముఖ్యపాత్ర వహిస్తున్నాయని అన్నారు. ప్రతి కళాశాలలో పోటీ పరీక్షలకు ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేసి దేశవ్యాప్తంగా ఉన్న నిపుణులతో కోచింగ్ ఏర్పాటు చేస్తామని వైస్ ఛాన్సర్ రాజిరెడ్డి అన్నారు. అనంతరం ఉద్యాన విద్యార్థుల అవగాహన క్షేత్రాలను పరిశీలించి మొక్కల సాంద్రత పెంచితే వేసవిలో తోట పంటలను రక్షించ వచ్చని తెలిపారు. జిల్లాలో సమస్యాత్మక భూములు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో భూసార పరీక్షలు చేపట్టిన తర్వాతే ఉద్యాన తోటలు పెంచుకోవాలన్నారు. ఉద్యాన కళాశాల ఆధ్వర్యంలో మామిడి, నేరేడు, దానిమ్మ, ఫిగ్, సీతాఫలం వంటి పండ్ల తోటల్లో అంటు మొక్కల ఉత్పత్తి చేసి రైతులకు అందిస్తామని తెలిపారు. తోటల్లో నీటి కుంటలు నిర్వహణతో వేసవిలో పంటలను కాపాడుకోవచ్చని డాక్టర్ రాజిరెడ్డి తెలిపారు. ఉద్యాన ఆధారిత పరిశ్రమలు, వ్యాపారాత్మక అవకాశం ఉన్న ఉత్పత్తులపై దృష్టి సారించాలని విద్యార్థులను కోరారు. విద్యార్థి




ఉద్యాన అంకుర పరిశ్రమల ఏర్పాటుకు యూనివర్సిటీ నిధులు ఇవ్వడానికి సిద్ధంగా ఉందన్నారు. విద్యార్థినులకు అదనపు గదుల నిర్మాణం త్వరలోనే చేపడతామని తెలిపారు. అన్ని ఉద్యాన పంటలపై అవగాహన కోసం వివిధ జిల్లాలు, రాష్ట్రాలకు స్టూడెంట్స్ ఎక్స్పోజర్ విజిట్స్ ఏర్పాటు చేస్తామన్నారు.

**అందుబాటులోకి భారత వాతావరణ కేంద్రం ఆటోమేటిక్ వెదర్ స్టేషన్**

భారత వాతావరణ కేంద్రం ఆటోమేటిక్ వెదర్ స్టేషన్ ప్రారంభించిన వైస్ ఛాన్సర్ త్వరలోనే ఖచ్చితమైన వాతావరణ ఆధారిత ఉద్యాన సలహాలతో రైతులకు చీడపీడల నివారణ, సాగులో మెలకువలు విశ్వవిద్యాలయం అందిస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. నూతనంగా ప్రారంభించిన ఆటోమేటిక్ వెదర్ రిజిస్ట్రేషన్ తో ఉష్ణోగ్రత, గాలిలో తేమ, వర్షపాతం, గాలి దిశ, సూర్యరష్మి, సంబంధించిన అంశాలు ఇక స్థానికంగా ఉద్యాన కళాశాల నుంచి రైతులకు జిల్లా వ్యాప్తంగా అందుతాయని తెలిపారు.కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ భగవాన్, అసోసియేట్ డీన్ డాక్టర్ పిడిగం సైదయ్య, ఎస్టేట్ ఆఫీసర్ నాగేశ్వర్ రెడ్డి, అడ్వైజర్ వీరాంజనేయులు, డాక్టర్ షహనాజ్, పూర్ణిమ మిశ్రా, శ్రీనివాస్, శంకర్ స్వామి, గౌతమి, విద్యా, నవ్య శ్వేత, భాస్కర్, విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.



# ఎమ్మార్పీఎస్ నిరసన దీక్ష

**నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి మిరియాల నాగేశ్వరరావు**

ఎర్రుపాలెం మండలం ఈరోజు అనగా 12 మార్చ్ 2025న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పిలుపుమేరకు ఎర్రుపాలెం మండలంలోని ఎమ్మార్పీఎస్ నాయకులు కూరపాటి ప్రభాకర్ రావు గారి ఆధ్వర్యంలో ఎర్రుపాలెం మండల హెడ్ క్వార్టర్ లో గ్రూప్ వన్ టు త్రీ పోస్టులు ఎస్సీ రిజర్వేషన్ ఖరారు చేయకుండా నియామకాలు నిరసన దీక్ష చేసినారు ఎమ్మార్పీ నాయకులకు బిజెపి ఎస్సీ సెల్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి దేవరకొండ కోటేశ్వరరావు ఎర్రిపాలెం మండల జనసేన పార్టీ మండల కోఆర్డినేటర్ మిరియాల నాగేశ్వరరావు పూలమాలలు వేసి నిరసన దీక్షలో కూర్చున్న పెట్టినారు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న వారు ఎమ్మార్పీఎస్ నాయకులు ఖమ్మం జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి దేవరకొండ కోటేశ్వరరావు పురుషోత్తం గారు ఎర్రుపాలెం మండలం జనసేన పార్టీ మండల కోఆర్డినేటర్ మిరియాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# బాధిత కుటుంబానికి తూడి ఇన్ ఫ్రా ఉద్యోగుల సాయం

**పెద్దమందడి నేటి ఫోకస్ న్యూస్:**



వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి సోదరుడు తూడి శ్రీనివాస రెడ్డికి చెందిన తూడి ఇన్ఫ్రా ఉద్యోగులు అదే సంస్థలో పనిచేసే ఓ ఉద్యోగి ఆకస్మిక మరణం చెందడంతో బాధిత కుటుంబానికి ఒక లక్ష 7 వేల 500 ఆర్థిక సాయాన్ని చెక్కు రూపంలో అందజేశారు. హైదరాబాద్ లోని జిల్లెలగూడలో నివాసం ఉండే మహేష్ ఈ ఏడాది జనవరి 14న సంక్రాంతి పండగ రోజు ఇంటిపై పతంగులు ఎగురవేస్తూ ప్రమాదవశాత్తు నాలుగు అంతస్తుల ఇంటి పైనుంచి కింద పడి చనిపోయాడు. బాధితుడికి భార్యతో పాటు 8 సంవత్సరాల కుమారుడు ఆరు సంవత్సరాల కుమార్తె ఉన్నారు. దీంతో బాధిత కుటుంబాన్ని ఆదుకునేందుకు తూడి ఇన్ఫ్రా మేనేజింగ్ డైరెక్టర్ తూడి శ్రీనివాసరెడ్డి ప్రమాద సమయంలోనే 1,50,000 అందజేయగా ప్రస్తుతం హైదరాబాద్ హెడ్ ఆఫీస్, ఒరిస్సా సైట్, కర్నె తండా లిఫ్ట్ ఇరిగేషన్ సైట్ లలో పనిచేసే కొందరు ఉద్యోగులు మానవతా దృక్పథంతో బాధిత కుటుంబానికి తమ వంతు ఆర్థిక సహాయాన్ని అందజేసినట్లు వారు తెలిపారు.

# విద్యార్థులకు మ్యూజిక్ సిస్టం, టై, బెల్టులు ప్రదానం

**పెద్దమందడి నేటి ఫోకస్ న్యూస్:**

మండల పరిధిలోని చిలకటోనిపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బుధవారం కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు వరప్రసాద రావు పాఠశాల హెడ్ మాస్టర్ తో కలిసి మ్యూజిక్ సిస్టం, టై, బెల్టులు ప్రధానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమయానికి పాఠశాలకు చేరుకొని విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలని నాణ్యమైన విద్య అందించాలని కోరారు.



# బాల విద్యార్థుల నృత్య ప్రదర్శన అదుర్స్

### శ్రీరంగ రమ్య కల్చరల్ స్పెషల్ యాక్టివిటీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో

**తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ మార్చ్ 12**

యాదాద్రి భువనగిరి జిల్లా లోని స్వర్ణ గిరి ఆలయంలో నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో తొర్రూరు మువ్వ డ్యాన్స్ అకాడమీ కి చెందిన బాల విద్యార్థులు అద్భుత పేరిణి నృత్య ప్రదర్శన తో ఆకట్టుకున్నారు. శ్రీ రాగ రమ్య కల్చరల్, సోషల్ యాక్టివిటీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో స్వర్ణగిరి ఆలయంలో క్లాసికల్ డాన్స్, మ్యూజిక్ ఫెస్టివల్ పేరిట ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు, స్థానికుల నడుమ ప్రదర్శించిన పేరిణి సాంప్రదాయ నృత్య ప్రదర్శన ఆద్యంతం ఆహుతులను ఆకట్టుకుంది. బాల విద్యార్థుల నృత్య ప్రదర్శనను తిలకించిన నిర్వాహకులు విద్యార్థులు, మాస్టర్ రాజేందర్ ను ప్రత్యేకంగా అభినందించారు. నేటితరం విద్యార్థులు సాంప్రదాయ నృత్య ప్రదర్శనలు



నేర్చుకోవడం అవసరమని, భారతీయ సంస్కృతిలో సాంప్రదాయ నృత్య ప్రదర్శనలకు ప్రత్యేక స్థానం ఉందని నిర్వాహకులు తెలిపారు. ఈ నృత్య ప్రదర్శనలో విద్యార్థులు లాస్విత, జాహ్నవి మహాన్య, సాయి సహస్ర, ప్రీతిక, విద్వాణి , ఆరోహి, మనస్విని, శ్రీవల్లి, నిశ్చల, నిక్షిప్త అన్వి , కారుణ్య, మణిద్వీప, ఈశా తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పెళ్లి రోజు వేడుకలు

**పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు మార్చి 12**



రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు %-% ఉషమ్మ దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకను బుధవారం మండలంలోని అవతాపురం, బొమ్మకల్లు గ్రామంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అవుతాపురం గ్రామంలో టిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు పాలకొండ కృష్ణ మూర్తి శర్మ ఆధ్వర్యంలో స్థానిక టిఆర్ఎస్ నాయకుల సమక్షంలో పెళ్లిరోజు వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, టిఆర్ఎస్ నాయకులు ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# సివిల్ జడ్జి కోర్ట్ అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా ఆరెల్లి శ్రీనివాస్ గౌడ్

**మహబూబాద్ నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు మార్చి 12**

గత ఎన్నో ఏళ్లుగా న్యాయవాద వృత్తిలో కొనసాగుతూ సివిల్, క్రిమినల్ న్యాయవాదిగా కొనసాగుతున్న ఆరెల్లి శ్రీనివాస్ గౌడ్ జిల్లా సీనియర్ సివిల్ జడ్జ్ కోర్టులో అసిస్టెంట్ గవర్నమెంట్ లీడర్ గా బాధ్యతలు స్వీకరించారు. మహబూబాబాద్ కేంద్రంలో మంచి పేరుప్రఖ్యాతులు సాదించిన ఆరెల్లి శ్రీనివాస్ మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అనంతారం గ్రామానికి చెందిన ఆరెల్లి రాజయ్యగౌడ్-సోమక్క దంపతుల కుమారుడు శ్రీనివాస్ ఏజిపి గా నియామకం కావడం పట్ల జిల్లావ్యాప్తంగా పలువురు హర్షం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. ఈ అవకాశం దక్కడు నాకు పూర్వజన్మ సుకృతమని పేర్కొన్నారు. బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్ ను న్యాయస్థానం లోని న్యాయమూర్తులను మర్యాదపూర్వకంగా కలిసారు. వారితోపాటు శాఖకు చెందిన పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు.

# యువకులు బాధ్యతాయుతంగా ఎదగాలి





### -ఉమ్మడి జిల్లా స్థాయి యువజన ఉత్సవ్ కార్యక్రమంలో ఎస్పి రావుల గిరిధర్

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

రానున్న కాలమంతా యువకులదేనని యువకులు సంస్కారవంతంగా బాధ్యతాయుతంగా ఉండాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ కోరారు. బుధవారం పాలిటెక్నిక్ కళాశాలలో నెహ్రూ యువ కేంద్ర వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి యువ ఉత్సవ్ 2025 కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చేతుల్లో దేశ భవిష్యత్తు ఉందని సరైన మార్గం ఎంచుకుంటే ప్రపంచంలో మనకు తిరుగు లేదని అన్నారు. తల్లిదండ్రులను గురువులను సాటివారిని గౌరవించే తత్వాన్ని అలవర్చుకోవాలని సూచించారు. యువ ఉత్సవంలో భాగంగా 15 నుంచి 25 సంవత్సరాల వయసు కలిగిన యువతీ యువకులకు నిర్వహించిన కవిత్వం చిత్రలేఖనం మేళ ఉపన్యాసం వంటి వివిధ రకాల పోటీలలో పాల్గొని ప్రతిభ కనబరిచిన వారికి ఎస్పీ గిరిధర్ ప్రశంసా పత్రాలు మెమొంటోలు అందించారు. కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర జిల్లా అధ్యక్షులు కోట నాయక్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ జగన్ జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస్ సుధీర్ రెడ్డి సొసైటీ మెంబర్ రాజేందర్ అధ్యాపకులు మల్లయ్య నిస్వార్థ ఆర్గనైజేషన్ సభ్యులు అరవింద అనిల్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బీజెపి బీఆర్ఎస్లు ఓట్ల రాజకీయాలు చేస్తున్నాయి

### అచ్చంపేట అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి కేతావత్ చందర్ నాయక్

**అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిది ఆర్ భరత్ మర్చి 12**



బీజెపి, బీఆర్ఎస్ పార్టీలు ప్రజల కోసం కాకుండా ఓట్ల రాజకీయాలు చేస్తున్నాయని అచ్చంపేట అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి కేతావత్ చందర్ నాయక్ అన్నారు. ఆయన అచ్చంపేట లో విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ పోటీ చేయకుండా బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులకు మద్దతు తెలిపి వారి గెలుపు కోసం కృషి చేశారని ఆయన అన్నారు. సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి ప్రవేశ పెడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రతి గడపగడపకు తీసుకెళ్తామని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చూపుతామని అన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థి నిలబెట్టలేని బిఆర్ఎస్ పార్టీకి త్వరలోనే మన కూడా లేకుండా పోతుందని విమర్శించారు.